


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
సోమవారం 3 మార్చి 2025 3 పేజీలు



# ఆటో డ్రైవర్లకు
# ఏదీ జీవన భృతి?




- ఏటా రూ. 12వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ
- నెలలు కావస్తున్నా అందని సాయం
- పథకం ఊసే ఎత్తని రాష్ట్ర ప్రభుత్వం
- ఫ్రీ బస్సులతో ఆటోలకు తగ్గిన గిరాకీ
- ఈఎంఐలు కట్టలేక.. కుటుంబాలు గడువక అవస్థలు
- జీవన భృతి ఇవ్వాలని డ్రైవర్ల డిమాండ్

సూర్య రాజంపేట

కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల జీవనం ఆగమ్యగోచరంగా మారింది. చాలామంది డ్రైవర్ల కుటుంబాలకు పూట గడవడమే కష్టమైంది. మహాలక్ష్మి పథకం అనంతరం ఆటోలకు గిరాకీ లేక.. ప్రభుత్వం పట్టించుకోక అరిగోస తీస్తున్నారు. డ్రైవర్ల ఆందోళనలకు దిగొచ్చిన సర్కారు ఏటా రూ.12వేల జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటికీ ఆచరణకు నోచలేదు. స్వయంగా మంత్రులు ప్రకటించి తొమ్మిది నెలలు అయినా ఇప్పటికీ అమలు చేయలేదు.. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నది. ఆధార్ కార్డు చూపిస్తే పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌ల్లో ఉచితంగా జర్నీ చేసే వెసులుబాటు కల్పించింది. ఈ పథకం ఆటోల గిరాకీపై ప్రభావం చూపుతున్నది.

2లో

### పంటలకు సాగునీరును
## పొదుపుగా వాడుకోవాలి

- మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి

సూర్య రెంజల్

రైతులు పంటలకు సాగునీరును పొదుపుగా వాడుకోవాలని, నీటిని వృధా కాకుండా జాగ్రత్త పడాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సూచించారు. ఆదివారం రెంజల్ మండలంలోని తాడిబిలోలి, బోర్గం, సాటపూర్, రెంజల్ గ్రామాల రైతులతో కలిసి మాట్లాడారు. మండలంలో వేసినటు వంటి వరి పంటలను కాపాడుకునేందుకై రైతులు సాగునీరు ను పొదుపుగా వాడుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎత్తిపోతల పథకం ద్వారా వస్తున్నటు వంటి నీటిని వృధా కాకుండా జాగ్రత్తగా పంటలకు సాగునీరు వినియోగించుకోవాలన్నారు. బోర్గంలో చెరువుకు వచ్చే తూము మరమ్మత్తులు చేపట్టాలని సూచి ంచారు. రెంజల్ చెరువులోకి వెళ్లే తూము ద్వారా నీటిని అందించేలా ఇరిగేషన్ అధికారులు చూడాలన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందస్తు చర్యలను చేపట్టడం జరుగుతుందని దానిలో భాగంగా పంటలను కాపాడుకునేందుకు సాగునీరు ను సక్రమంగా వినియోగించుకోవాలని, త్రాగునీటి ఎద్దడి కూడా ఏర్పడకుండా మండలంలో అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని (మిగతా 2లో)



### సాలూర ఎత్తిపోతల వద్ద
## ఉద్యోగులపై దొంగల దాడి

సూర్య బోధన్

సాలూరమండల శివారులోని ఎత్తిపోతల పంప్ హౌస్ వద్ద రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ట్రాన్స్ఫార్మర్ దొంగిలించడానికి యత్నించగా అక్కడే ఉన్న ఆపరేటర్ వాచ్మెన్ అడ్డగించడంతో వారిపై దాడి చేసి ట్రాన్స్ఫార్మర్ వెళ్లకపోవడంతో అక్కడ నుంచి పరారయ్యారు. గతంలో రెండుసార్లు ట్రాన్స్ఫార్మర్ కాయిల్‌లను దొంగలు దొంగిలించారు .. వెంటనే దొంగలను (మిగతా 2లో)



## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందిస్తాం..

సూర్య- నవీపేట్

- అక్రమంగా వాడుకుంటే కేసులు నమోదు చేస్తాం..
- పంటల పరిశీలనలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..

2లో




# ఆటో డ్రైవర్లకు ఏదీ జీవన భృతి?

**సూర్య రాజంపేట**

సర్కారు నిర్ణయంతో తాము తాము వీధిన పడ్డామంటూ ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టగా, డ్రైవర్లను ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీకి వారికి మద్దతు నిలిచింది. వరుస ఆందోళనలకు ప్రభుత్వం దిగి వచ్చింది. ఆటో కార్మికుల ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కల్లిబొల్లి మాటలు చెప్పింది. ప్రతి డ్రైవర్‌కు ఏడాదికి రూ. 12వేల జీవన భృతి కల్పిస్తామని అసెంబ్లీ సాక్షిగా మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశంలో ఇదే విషయం స్పష్టం చేశారు. సర్కారు చేసే సాయం రోజుకు రూ.33 అని, ఇది తమ జీవనానికి ఎలా సరిపోతుందని ఆటో డ్రైవర్లు అప్పట్లోనే మండిపడ్డారు. ప్రభుత్వం మాత్రం అది కూడా అమలు చేయడం లేదు. ఇప్పటి వరకూ ఒక్క డ్రైవర్ అకౌంట్లో కూడా రూపాయి పడింది లేదు. ప్రభుత్వ ఉద్యోగులు, సింగరేణి, ఆర్టీసీ కార్మికులకు దసరా సందర్భంగా బోనస్ ప్రకటించిన ప్రభుత్వం ఆటో కార్మికులను ఎందుకు పట్టించుకోవడం లేదని ఆటో డ్రైవర్ యూనియన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు నిత్యం వందలాది ఆటోలు వస్తూ పోతూ ఉంటాయి. తద్వారా అనేక కుటుంబాలకు ఉపాధి లభిస్తున్నది. గతంలో నిత్యం ఖర్చులన్నీ పోగా నాలుగైదు వందల చేతికి వచ్చేవి. కుటుంబ పోషణకు ఇబ్బంది ఉండేది కాదు. ఫ్రీ బస్సు వచ్చాక ఆటోలకు ఆదరణ తగ్గింది. గతంలో వచ్చిన డబ్బులో సగం గిరాకీ కూడా ఉండడం లేదు. రోజుకు రూ.200 కూడా మిగలడం లేదని డ్రైవర్లు వాపోతున్నారు. బండి కిస్తీలు కూడా చెల్లించలేకపోతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అప్పులు తెచ్చి చెల్లిస్తుండగా, మరికొందరు కిస్తీలు కట్టలేక చేతులెత్తేస్తున్నారు. దాంతో ఫైనాన్స్ వాళ్లు బండ్లను గుంజుకుపోతున్న ఘటనలు కనిపిస్తున్నాయి. ఇటీవల అప్పుల బాధ తాళలేక భూదాన్‌పోచంపల్లి మండలంలో ఓ ఆటో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీవన భృతి అందించాలని ఆటో కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

### జీవనభృతి అందించాలి



కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. సంవత్సరానికి రూ.12 వేలు జీవన భృతిని ఇస్తామని చెప్పి నెలలుగా కాలం గడుపుతున్నది. ఈఎంఐలు కట్టలేక, కుటుంబ ఖర్చులకు వెళ్లక ఆర్థిక ఇబ్బందులతో చనిపోయిన ఆటో డ్రైవర్లు ఉన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జీవన భృతిని అందించాలి. లేకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతాం..

**- సంతోష్ (ఆటో డ్రైవర్)**

## పలు పెళ్లిళ్ల లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్,మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని లింగారెడ్డి పెట్ గ్రామానికి చెందిన మాజీ కౌన్సిలర్ భూమిగారి రాము సోదరుడు చందు వివాహం పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహి ంచారు. ఆయన ఆహ్వానం మేరకు మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పట్టణ కేంద్రంలోని పోసానిపల్లి గ్రామానికి చెందిన జంగ అంజయ్య కుమారుడు శివరాజ్ వివాహం పోసానిపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు జడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, పోసానిపల్లి లింగం, సాయిలు తదితరులు ఉన్నారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి

**సూర్య,భీమ్‌గల్:**

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడ సహకరించాలని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని రెండో వార్డ్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ లో మురికి కాలువలను శుభ్రం చేసి, కాలువల్లో నుండి తీసిన చెత్త ను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించారు. మార్చి 1 నుండి పట్టణం లో అన్ని వార్డ్ లలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను 18 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ సిబ్బంది ఎంత చేసినప్పటికి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పనిలో ప్రజలు కూడ భాగస్వామ్యములు కావాలని అన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, ఇంట్లో పోగు చేసిన చెత్తను మున్సిపల్ చెత్త తీసుకెళ్లే వాహనాల్లోనే వేయడం అలవాటు చేసుకోవాలని కోరారు. ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రజలు, మున్సిపల్ భాగస్వామ్యంతో పట్టణం సుందరీకరణ దిశగా పయనించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సానిటరీ ఇంచార్జి ఇన్స్పెక్టర్ సున్నపు ఓంకార్, వార్డ్ అధికారి కొత్వల నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ పల్లికొండ శ్రీధర్, జవాన్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం అధ్యక్షుడు విద్య రవికుమార్ ను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన విద్యా రవి కుమార్ పట్టణ పద్మశాలి సంఘానికి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శుభ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ లు. ఆదివారం విద్య రవి కుమార్ ను శాలువాతో సన్మానించి, పూల బొకే ను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, మాజీ ఎంపీటీసీ షెకావత్ అలీ, పోసానిపల్లి లింగం, ముజిబ్ తదితరులున్నారు.



## ఘనంగా శ్రీ పాదరావు జయంతి.

**మోపాల్**

జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిజామాబాద్ కలెక్టరేట్ లో దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథి గా హాజరై శ్రీ పాదరావు చిత్ర పటానికి నివాళులు అరిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి ముత్తెన్న, కలెక్టరెట్ ఏ హెూ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని మోటాట్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజేశ్వరి-రాజిరెడ్డి దంపతుల కుమారుడు రత్నాకర్ రెడ్డి వివాహం సింధూ రెడ్డితో ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లవెల్లి అశోక్, గైని శ్రీనివాస్ గౌడ్, ఏనుగు వెంకట్ రెడ్డి, జూకంటి ప్రభాకర్ రెడ్డి, తక్కల్ల రవీందర్ రెడ్డి, జనగామ శ్రీనివాస్, అందాల రమేష్, రాజయ్య మండల నాయకులు పాల్గొన్నారు.



## పంటలకు సాగునీరు ను పొదుపుగా వాడుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్బిన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు సాయ రెడ్డి, జావిదోద్దీన్, సాయిబాబాగౌడ్, లచ్చవార్ నితిన్, శ్రీనివాస్, సురేష్, పోచయ్య,మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, డైరెక్టర్లు అంజయ్య,శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

## సాలూర ఎత్తిపోతల వద్ద ఉద్యోగులపై దొంగల దాడి....

(మొదటి పేజి తరువాయి)

పట్టుకోవాలని రైతులు పోలీసులను కోరుతున్నారు. దొంగలు మరాఠీలో మాట్లాడడంతో మహారాష్ట్ర దొంగలు అయి ఉండవచ్చని రైతులు భావిస్తున్నారు.



## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందిస్తాం..

**సూర్య- నవీపేట్**

జన్నెపల్లి, నవీపేట్ లో పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పంట పొలాలకు అవసరమైన నీటిని అందించాలని, ఏ ఒక్క రైతుకు చెందిన పంట ఎండిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక రైతు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుతూ చివరి ఆయకట్ట వరకు వెళ్లే విధంగా సహకరించాలని రైతులను కోరినారు. వేసవి ప్రారంభమైనందున సాగునీటిని రైతులు వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అలీ సాగర్ ఎత్తిపోతల పథకం కింద వర్షాకాలం మాదిరి వేసవిలో కూడా రైతులు పంటలు పండిస్తున్నారని, ఎండలు మండుతుండటంతో భూగర్భ జలాలు తగ్గిపోయి బోర్లు అడుగంటుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో జిల్లా కలెక్టర్ నీటిపారుదల శాఖ అధికారులను పంటలు ఎండకుండా చూడాలని ఆదేశించారని, రైతులు అధైర్య పడవద్దని ఆయకట్ట రైతులు క్రమ పద్ధతిలో కాకుండా ఎక్కువ సార్లు నీటిని వాడుకొని చివరి ఆయకట్టు వరకు వెళ్లకుండా అడ్డుపడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భగవాన్,మోస్రా సాయిరెడ్డి, బేకరీ సాయిలు, నవీన్ రాజ్, సంజీవ్ రెడ్డి, గోపాల్, రవి తో పాటు నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న పండుగకు మాజీ ఎమ్మెల్యే కు ఆహ్వానం



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గొల్లపల్లి మల్లన్న పండుగ సందర్భంగా గొల్లపల్లి యాదవ సంఘం తరపున ఎల్లారెడ్డి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కి ఆదివారం రోజునఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. సోమవారం నాడు మల్లన్న కళ్యాణ ఉత్సవానికి విచ్చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేంద్ర కి స్వాగతం సుస్వాగతం అటికెల పెద్ద మల్లేష్ యాదవ్ గొల్లపల్లి టి అలాగే రామారెడ్డి మండల్ మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి మరికంటి బుచ్చన్న రామారెడ్డి మండల్ మాజీ రైతు కమిటీ అధ్యక్షులు గురజాల నారాయణరెడ్డి మాజీ గొల్లపల్లి టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రెడ్డి మల్లేశ్ సర్పంచ్ పదిగేల శ్రీనివాస్ ఉప సర్పంచ్ పోతునూర్ ప్రసాద్ గొల్లపల్లి సీనియర్ నాయకులు కార్యకర్తలు అతితరులు పాల్గొనడం జరిగింది.

# సమాజంలో గొప్ప వ్యక్తులను తయారు చేసేది ఉపాధ్యాయులే

## -పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు కుషాల్


**సూర్య,లింగంపేట్**

సమాజంలో గొప్ప వ్యక్తులను తయారు చేసేది ఉపాధ్యాయులేనని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు కుషాల్ అన్నారు.ఆయన ఆదివారం లింగంపేట్ మండల కేంద్రంలోని డిపిఎల్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సూరయ్య సార్ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. సూరయ్య సార్ ను విద్యార్థులు పూలతో స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి,వివేకానంద చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతిని ప్రజ్వలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తూ బడిని దేవాలయంగా భావించి 30 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో విద్యార్థులను తీర్చిదిద్ది గొప్ప వ్యక్తులుగా తయారు చేసిన వ్యక్తి ఉపాధ్యాయుడు సూరయ్య అని అన్నారు.నాలుగు గోడల మధ్య సమాజం నిర్మాణం అవుతుందంటే ఇలాంటి అంకితభావంతో



పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఉన్నంతవరకు సమాజంలో గొప్ప వ్యక్తులు తయారవుతున్నారని పేర్కొన్నారు.గురుతర మైన బాధ్యతను తన భుజస్కంధాల పైన వేసుకొని 30 సంవత్సరాల నుండి నిర్వీర్యముగా విద్యార్థుల పాఠశాల బాధ్యతలను సూరయ్య సార్ తీసుకున్నారని అన్నారు. సూరయ్య సార్ సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం విద్యాధికారి షౌకతలి మాట్లాడుతూ లింగంపేట్ మండల ప్రజల ఆదరాభిమానాలు పొందుతు విద్యార్థులను క్రమశిక్షణకు మారుపేరుగా తీర్చిదిద్దిన వ్యక్తి సూరయ్య సార్ అన్నారు.సూరయ్య సార్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని తెలిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు శోభారాణి,సంధ్యారాణి, రవీందర్ శర్మ,వహీద్ సిద్ధికి,రామకృష్ణ,రాములు సార్ లు సూరయ్య సార్ పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు అనంతరం పదవి విరమణ చేసిన సూరయ్య సార్ అతని బాగస్వామి అనసూయను పిఆర్టియు మండల శాఖ తరపున ఘనంగా శాలువలతో సన్మానించారు.విద్యార్థులు ప్రదర్శించిన స్వాగతం డాన్స్,గురు బ్రహ్మ గురు విష్ణు,మేమే ఇండియన్స్ అనే ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,స్నేహితులు బంధువులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి ని సన్మానించిన గ్రామస్తులు



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మోసంపూర్ గ్రామం లోని ఎస్ ఎస్ 3 ట్రాన్స్ఫార్మర్ 63 నుంచి ,100 కే.వి ట్రాన్స్ఫార్మర్ ఇప్పించినందుకు ఉమ్మడి సదాశి వనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావును ఆదివా రం సాయంత్రం రైతులు శాలువాతో సన్మానించారు.తమ పంటలను కాపాడడానికి విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ ఇప్పించిన ందుకు తాము రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం సహకారం అందిస్తున్న మీకు ఏ సమయంలోనైనా తాము మద్దతుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మంగలి పోచయ్య, నామాల రాజేందర్, సాకలి గోపాల్, %వీ% మురళి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తపాల శాఖలో ఈ నెల 5 న ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

**సూర్య,లింగంపేట్**

ఈ నెల 5 న లింగంపేట్ మండల కేంద్రంలోని తపాలా శాఖ కార్యాలయంలో ఆధార్ కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని తపాల శాఖ నిర్వాహకులు సూర్య తెలిపారు.జిల్లా తపాలా శాఖ సబ్ డివిజన్ అధికారి సుజిత్ కుమార్ ఆదేశానుసారం లింగంపేట మండల కేంద్రంలోని తపాలా శాఖ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ఆధార్ నమోదుపాటు ఆధార్ లో సవరణ, పుట్టిన తేదీ,వయసు మార్పు అడ్రస్ మొబైల్ నెంబర్ ఈమెయిల్ నెంబర్ బయోమెట్రిక్ ఫోటో వేలిముద్రలు కనుపాపలు సరిచేసుకోవచ్చు అన్నారు. సంబంధిత ఒరిజినల్ పత్రాలు తీసుకొని వచ్చి మార్పు చేసుకోవచ్చా అన్నారు.ఈ అవకాశాన్ని మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించి నటువంటి ప్రజలు విద్యార్థిని విద్యార్థులు నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## లిటిల్ ఫ్లోవర్ హై స్కూల్ విద్యార్థికి ప్రోత్సాహ బహుమతిలి

**సూర్య మెండోరా:**

జనవరి నెలలో జరిగినటువంటి విశ్వం ఎడ్యుకేట్ వారు నిర్వహించిన వేదిక్ మ్యాథ్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థి



ఎస్.మనిదీప్ 8వ తరగతి ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలకు ఎంపికైనా విద్యార్థి కు ఈ ఆదివారం రోజు హైదారాబాద్ లో విశ్వం ఎడ్యుకేట్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ వెల్గటూర్ విద్యార్థి మణిదీప్ 8వ, తరగతి జాతీయ స్థాయి లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచినాడు. మరియు 5000 వేల రూపాయల ప్రోత్సాహ బహుమతి గెలుచుకున్నాడు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ అజ్మాత్ పాషా ఆనందం వ్యక్తం చేశారు.ఇందుకు సహకరించిన ఉపాద్యాయులందరికీ మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక దన్వాదములు తెలియజేసారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసిన రాజంపేట పోలీసులు

**సూర్య రాజంపేట**

ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా లేత మామిడి తాండా నుంచి ఇతర గ్రామాలకు అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు రాజంపేట పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. తెల్లవారుజామున నిర్వహించిన తనిఖీల్లో, నడిమి తాండాకు చెందిన వ్యక్తి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు ట్రాక్టర్‌ను సీజ్ చేసి, సంబంధిత వ్యాక్తిపై కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుళ్లు సురేష్, చరణ్ కీలకంగా వ్యవహరించారు. వారి కృషిని గుర్తించిన ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు.పరిసర ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ రవాణా నిలువరిం చేందుకు పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటామని, ఎవరైనా ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసు అధికారులు స్పష్టం చేశారు..

## దుద్దిళ్ల శ్రీ పాద రావు సేవలు మరువలేనివి. డి సి పీ - బస్వారెడ్డి.

**సూర్య మోపాల్**

మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు సేవలు మరువలేనివని అదనపు డీ సి పీ, బస్వారెడ్డి పెర్కోన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సి పీ




కార్యాలయంలో అయన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బం గా డి సి పీ మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్న ఆయనను మావోయిస్టులు ఆకరణంగా మట్టు బెట్టారని అన్నారు. అయన ప్రజలకు చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయని పెర్కన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు డీ సి పీ (ఏ ఆర్) రాంచేందర్ రావు., ఆఫిస్ సూపరిండెంట్ శెంకర్, ఆర్ ఐ (వెల్పర్ )శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బయాగోని నారాయణ నూతన గృహప్రవేశ ఆహ్వానం మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల



సత్యనారాయణ హాజరైన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, సాయిలు, రాము, గోపాల్, సంగమేష్, బాలప్ప, మల్లేష్, గోపాల్ గౌడ్ తదితరులున్నారు.

## కామారెడ్డి ఆఫ్ మారథాన్ లో పాల్గొన్న పైడి ఎల్లారెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి ఆఫ్ మారథాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5k,10k ,21k మరియు 3k కిడ్ రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ శాస్త్రవేత్త డా॥ శ్రీ పైడి ఎల్లారెడ్డి పాల్గొనడం జరిగింది. కామారెడ్డి పట్టణం లో ని ఇందిరాగాంధీ స్టేడియంలో కామారెడ్డి హాఫ్ మారథాన్ ఆధ్వర్యంలో చైల్డ్ హుడ్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం లో భాగంగా 5k,10k,21k మరియు 3k కిడి రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ శాస్త్రవేత్త డా॥ పైడి ఎల్లారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సమాజాన్ని క్యాన్సర్ నుండి మేలుకొలుపుడానికి ఉపయోగపడతాయని మరియు రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాలు రెట్టింపు చేసి క్యాన్సర్ ని తరిమికొట్టాలని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## తిప్పాపూర్ లో ప్రారంభమైన క్రికెట్ పోటీలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ లో టి పి ఎల్ సీజన్ వన్ క్రికెట్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమ య్యాయి. సుమారు 40 జట్లు పాల్గొంటున్న టి పి ఎల్ క్రికెట్ లీగ్ పోటీలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా లలో ఉన్న యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందు కు ఇలాంటి టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, టిపిఎల్ క్రికెట్ లీగ్ నిర్వాహకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన బెగరి లక్ష్మీ శుక్రవారం ప్రమాదవశాత్తు హైదరాబాద్ లో మృతి చెందిన. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ ఆదివారం బెగరి లక్ష్మీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బెగరి లక్ష్మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. బాదలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒట్లం భూమయ్య, నర్వ శంకర్,ప్రకాష్, దేవరాజ్,మసాని పెట్ చిన్న సాయిలు, మెంబర్ కాశిరం,గౌతమ్, విట్ఠల్, రమేష్,శేఖర్, రమేష్ ,పోతురాజు సాయిలు, కొల్పుల కాశిరం,సాయిలు తదితరులు ఉన్నారు